
శని, ఆదివారాల్లో పత్తి కొనుగోళ్ల నిలిపివేత

బోథ్, జనవరి 4: బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలోని జిన్నింగ్‌లలో శని, ఆదివారాల్లో సీసీఐ వారు పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ సెక్రెటరీ దేవన్న తెలిపారు. విషయాన్ని గమనించి రైతులు సహకరించాలని కోరారు. అంతేగాక సీసీఐ ఆధ్వర్యంలో సాయంత్రం 5 గంటలలోపు మాత్రమే పత్తి కొనుగోలు జరుగుతాయని ఆ తర్వాత వచ్చిన వాహనాలకు అనుమతి లేదన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి 5 గంటలలోపు జిన్నింగ్‌లకు చేరుకోవాలని అన్నారు.

నామినేటెడ్‌పై.. నజర్!



- రాష్ట్ర ప్రభుత్వంపై జిల్లా ఆశావహ నేతల ఆశలు
- సంక్రాంతి కానుకగా పదవులు కేటాయించే అవకాశం
- నియోజకవర్గ ఇన్‌చార్జీల నిర్ణయమే ఫైనల్
- నామినేటెడ్ పదవులపై రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ

ఆదిలాబాద్, జనవరి4 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పార్టీ సీనియర్ నేతలు నామినెట్ పదవులపై నజర్ పెడుతున్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా నెల రోజులు గడిచిపోవడంతో ఇక కాంగ్రెస్‌లో నామినెట్ పదవుల లొల్లి మొదలయ్యింది. ఇప్పటికే రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కొందరు బీఆర్ఎస్ ముఖ్యనేతలు కాంగ్రెస్‌లో చేరిపోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం నామినెట్ పదవులపై నాన్చడంతో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై జిల్లా ఆశావహ నేతలు భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీనే నమ్ముకుని పని చేస్తున్న నేతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఈ సారైనా ఏదో ఒకటి నామినెట్ పదవి దక్కడం ఖాయమన్న ధీమాతో కనిపిస్తున్నారు. ముఖ్యంగా విజయడెయిరీ, డీసీసీబీ, డీసీఎంఎస్, గ్రంథాలయ చైర్మన్, మార్కెట్ కమిటీ, దేవాదాయ చైర్మన్, ఐసీడీఎస్ చైర్మన్, ఐటీడీఏ చైర్మన్, పార్టీ పదవులతో పాటు అవిశ్వాసం తీర్మానాలతో ఖాళీ అయ్యే పదవులపై కాంగ్రెస్‌లో ఆసక్తి కనిపిస్తోంది. ఇప్పటికే నామినెట్ పదవులపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే పదవులు కేటాయించే అవకాశం ఉందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యతనిచ్చే అవకాశం ఉందంటున్నారు. నామినెట్ పదవులు తెరపైకి రావడంతో రాజకీయ వర్గాల్లో విస్తృతమైన చర్చ కొనసాగుతోంది.

సంక్రాంతికి ముహూర్తం..

సంక్రాంతి పండుగ కానుకగా ఆశావహ నేతలకు నామినెట్ పదవులను కేటాయించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధికారంలోకి వస్తే ప్రాధాన్యత ఇస్తామని ఎన్నికల సమయంలో పార్టీలో చేర్చుకున్న వారితో పాటు సీనియర్ నేతలు కొత్తగా పార్టీలో చేరుతున్న వారి పేర్లను పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్ర, జిల్లా స్థాయి నామినెట్ పదవులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వం విజయ డెయిరీ చైర్మన్ పదవిని జిల్లాకు చెందిన లోకభూమారెడ్డికి కేటాయించింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాకు మళ్లీ ఆ పదవిని కేటాయిస్తుందా లేదా అనే ఆసక్తి కనిపిస్తోంది. ఈ పదవితో పాటు కంది శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవిని కూడా ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి పండుగ ముహూర్తంగా నామినెట్ పదవులు కేటాయించే అవకాశం ఉండడంతో జిల్లాకు చెందిన పలువురు నేతలు కొద్ది రోజులుగా హైదరాబాద్‌లోనే మకాం వేసి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

పక్కా హామీతోనే...

కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పక్కా హామీతోనే డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజారెడ్డి కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క హామీతో మళ్లీ చైర్మన్ పదవి కాలాన్ని పొడగించే అవకాశం ఉందంటుని విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన డీసీసీబీ చైర్మన్ పదవిలో కొనసాగుతున్నారు. మరో 13 మాసాల్లోనే పదవీ కాలం ముగియనుంది. ఆయనపై యేడాది వరకు అవిశ్వాసం పెట్టేందుకు కూడా అవకాశం లేదంటున్నారు. అయినా అధికార పార్టీలో కొనసాగడం తప్పదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అడ్డిభోజారెడ్డికి ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలుస్తోంది.

పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడడంతో కీలక నేతలను పార్టీలో చేర్చుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు కంది శ్రీనివాస్‌రెడ్డి, ఆడే గజేందర్ సమ్మతితోనే చేరికలు జరిగాయన్న ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌లో చేరడంతో మరో సారి డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజారెడ్డేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంత మంది నేతలు పదవులను కాపాడుకునేందుకు కాంగ్రెస్‌లో చేరుతుండగా మరికొంత మంది నేతలు నామినెట్ పదవులను ఆశిస్తూ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు.

త్వరలోనే నామినెట్ పదవులను కేటాయిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ఆశావాహ నేతలు పైరవీలను మొదలు పెట్టారు. పార్టీలో ఉన్న సీనియర్ నేతలతో పదవులను దక్కించుకునేలా ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ నియోజకవర్గ ఇన్‌చార్జిల నిర్ణయం ప్రకారమే నామినెట్ పదవులు దక్కే అవకాశం ఉందంటున్నారు. నియోజకవర్గ స్థాయిలో వారి నిర్ణయమే ఫైనల్ అంటూ అధిష్ఠానం పెద్దలు చెప్పడంతో ప్రస్తుతం వారి చుట్టూ ఆశావహ నేతలు చక్కర్లు కొడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థులే ప్రస్థుతం నియోజకవర్గ ఇన్‌చార్జీలుగా వ్యవహరిస్తున్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో సీనియర్ నేతలైనా గండ్రత్‌సుజాత, సంజీవ్‌రెడ్డి, సాజిద్‌ఖాన్‌లను పార్టీ పక్కన పెట్టడంతో కంది శ్రీనివాస్‌రెడ్డిదే హవా కనిపిస్తోంది. అయినా కొంత మంది కాంగ్రెస్ నేతలు రాష్ట్ర స్థాయిలో తమ గాడ్‌ఫాదర్ల ద్వారా పైరవీలు చేస్తున్నారు. జిల్లా డీసీసీ పదవీ ఖాళీ కావడంతో కంది శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఆడే గజేందర్, గోకగణేష్‌రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. కాంగ్రెస్‌లో లాబియింగ్ చేసిన వారికే పదవులు దక్కుతాయన్న ప్రచారం కూడా జరుగుతోంది. అయితే పార్టీనే నమ్ముకుని పని చేస్తున్న వారిని కాదని పార్టీలో కొత్తగా చేరుతున్న వారికి పదవులు ఇస్తే ఊరుకునేది లేదంటూ సీనియర్ నేతలు హెచ్చరికలు చేస్తున్నారు. దీంతో కొంత గందరగోళ పరిస్థితులకు దారితీస్తోంది.

మొదలైన పైరవీలు..



తగ్గుముఖం పట్టిన చలి తీవ్రత

- బోథ్ మండలంలో 12.8 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు

ఆదిలాబాద్,జనవరి4 (ఆంధ్రజ్యోతి) : నాలుగైదు రోజులుగా ఆదిలాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరగడంతో చలితీవ్రత తగ్గుముఖం పట్టింది. గురువారం జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30.3 కాగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18.2 డిగ్రీలుగా నమోదైంది. అత్యల్పంగా బోథ్ మండం సోనాలలో 12.8, బజార్‌హత్నూర్ మండలంలో 13.1, నేరడిగొండలో 14.0, ఇచ్చోడ మండలంలో 14.4 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో చలి ప్రభావం తగ్గుముఖం పడుతుందని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా 10 డిగ్రీలకుపైగానే కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా బోథ్, భీంపూర్, బేల మండలాల్లోనే కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయలశంకర్
- క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకపూజలు


క్యాంపు కార్యాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

ఆదిలాబాద్‌అర్బన్, జనవరి4: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే పాయలశంకర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచరణల మధ్య ఎమ్మెల్యే దంపతులు పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం పది మంది ఉజ్వల లబ్దిదారులకు గ్యాస్‌లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సేవలను అందించడానికి క్యాంపు కార్యాలయం ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు ఇక్కడికి వచ్చి వారి సమస్యలను విన్నవించుకోవాలన్నారు. వాటి పరిష్కారం కోసం తగుచర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎంపీ సోయంబాపురావ్‌తో కలిసి ఎమ్మెల్యే పాయలశంకర్ భోజనం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాయలశరత్, సిద్దు, బీజేపీ నాయకులు ఆదినాథ్, వేదవ్యాస్, రాజేశ్, జోగురవి, మయూర్‌చంద్ర, రితేష్‌రాథోడ్ తదతరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన డీసీసీబీ చైర్మన్


మంత్రి సీతక్కసమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న అడ్డి భోజారెడ్డి తదితరులు

ఆదిలాబాద్, జనవరి4 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజారెడ్డి బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొంత కాలంగా అడ్డిభోజారెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారం జోరుగా సాగింది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తాజాగా కాంగ్రెస్‌లో చేరి బీఆర్ఎస్‌కు షాకిచ్చారు. త్వరలోనే పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సొసైటీల చైర్మన్లు, డీసీసీబీ డైరెక్టర్లు, మరి కొంత మంది ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ప్రచారం జరుగుతోంది. అయితే అడ్డిభోజారెడ్డి పార్టీని వీడడంతో ఆదిలాబాద్, బోథ్ నియోజక వర్గాల్లో బీఆర్ఎస్‌కు కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందంటున్నారు. అడ్డి భోజారెడ్డి డీసీసీబీ చైర్మన్ పదవీ కాలం మరో 13 మాసాలు మిగిలి ఉండడంతో మళ్లీ పదవీ కాలాన్ని పొడగించుకునేందుకే కాంగ్రెస్‌లో చేరాడన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్‌జనార్దన్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైనా.. చివరి సమయంలో ఆయన చేరిక వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన తర్వాతనే పార్టీలో చేరే అవకాశం ఉందని తెలుస్తుంది.

సీతక్కను కలిసిన నాయకులు

భీంపూర్ : మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి రమేష్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, కూనార్పు వినోద్ నాయకులతో కలిసి రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి సీతక్కను గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని పలు గిరిజన గ్రామాలకు రోడ్డు సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ప్రతీ గ్రామానికి రోడ్డు సౌకర్యం

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్


నాగపూర్ గ్రామంలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్

తాంసి, జనవరి 4: రాంపూర్ నుంచి కప్పర్ల వరకు నాలుగు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం రూ. 12 కోట్ల నిధులను వెచ్చిస్తున్నట్లు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. గురువారం బండల నాగపూర్ గ్రామంలో రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించే దిశగా తమ నిధులను వెచ్చిస్తామన్నారు. ఎంతో నమ్మకంతో తననే గెలిపించిన బోథ్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటారన్నారు. ఏ సమస్య వచ్చినా తనకు తెలియజేస్తే తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపడతానన్నారు. ముఖ్యంగా ప్రతీ గ్రామంలో రోడ్ల సౌకర్యం ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటిసారిగా గ్రామానికి రావడంతో ఆయనను గ్రామస్థులు ఘనంగా స్వాగతించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగుల వెంకన్న, ఎంపీపీ మంజుల, జడ్పీటీసీ రాజు, మండల కన్వీనర్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలి

టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని బండల నాగపూర్ గ్రామంలో గురువారం కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్‌ను మాజీ ముఖ్యమంత్రి అనేందుకు మాటలు రావడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులు మనోధైర్యంతో పనిచేయాలన్నారు. ఎంతో నమ్మకంతో తనను గెలిపించిన బోథ్ నియోజక ప్రజలకు అనునిత్యం రుణపడి ఉంటాను అన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన చీఫ్ ఇంజనీర్

నేరడిగొండ, జనవరి4: బోథ్‌ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌ను నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీరింగ్, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్‌పే ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పీఆర్‌టీయూటీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ 2024ను బోథ్ నియోజక వర్గ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, ఎంఈవో భూమారెడ్డి పీఆర్‌టీయూటీఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కట్కూరి గంగాధర్, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

ఉట్నూర్ ఐటీఐలో 8న జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా

ఉట్నూర్, జనవరి4: ఉట్నూర్ కొమురంభీం ప్రాంగణంలో ఉన్న గిరిజన పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఈ నెల 8న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళామేళా నిర్వహిస్తున్నామని ఐటీఐ ప్రిన్సిపాల్ రమేష్‌బాబు తెలిపారు. ఐటీఐలో ఉత్తీర్ణులైన ఉమ్మడి జిల్లాలోని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్న మేళాకు తాము చదువుకున్న సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని, అంతకు ముందే అభ్యర్థులు అప్రెంటిస్‌షిప్ వెబ్‌సైట్‌లో తమ పేర్లు నమోదు చేసుకుని ఉండాలన్నారు. అదనపు వివరాల కోసం ప్రిన్సిపాల్ రమేష్‌బాబు ఫోన్ నెంబర్ 94902020237 సంప్రదించాలన్నారు.

అయోధ్య రాముని అంక్షింతల పంపిణీ


దుబార్‌పేటల్ అక్షితలను పంపిణీ చేస్తున్న వీహెచ్‌పీ సభ్యులు

ఇచ్చోడ, జనవరి4: రామచంద్ర స్వామిలోని సద్గుణాలు అందరి మదిలో నిలవాలని.. ప్రతి ఒక్కరి హృదయం రామనిలయం కావాలని వీహెచ్‌పీ అధ్యక్షకార్యదర్శులు పిల్లి నరేష్, గెడం నాగేందర్ ఆకాంక్షించారు. ఇచ్చోడ దుబార్‌పేట గ్రామంలో గురువారం మహిళలు మంగళ హారతులతో కాలనీల్లో అయోధ్య రామయ్య అక్షితలను శోభాయాత్ర నిర్వహిస్తూ భక్తులకు పంపిణీ చేశారు. ప్రతి ఇల్లు రామాలయం కావాలని.. ప్రజలందరూ సుఖ సౌఖ్యాలతో వర్ధిల్లాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ సభ్యులు సంతోష్, గ్రామస్థులు శంకర్, విఠల్ తదితరులు పాలొన్నారు.

నాగోబా జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- సీఎంతోపాటు మంత్రులు వచ్చే అవకాశం ఉంది
- ఆస్థాయిలో ఏర్పాట్లు చేయాలి
- అధికారులతో సమీక్షించిన కలెక్టర్ రాహుల్ రాజ్

ఇంద్రవెల్లి, జనవరి 4: ఆదివాసీల ఆరాధ్యదైవం, పుష్యమాసం అమావాస్యను పురష్కరించుకుని మెస్రం వంశీయులు మహాపూజతో ఫిబ్రవరి 9న ప్రారంభించే నాగోబా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మండలంలోని కేస్లాపూర్ నాగోబా ఆలయాన్ని సందర్శించి ఐటీడీఏ పీవో చహత్ బాజ్‌పాయ్‌తో కలిసి గురువారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నాగోబా ఆలయ పరిసర ప్రాంతంలో సందర్శించి మెస్రం వంశీయులు బస చేసే గోవడ్ స్థలం, మరుగుదొడ్లు, తాగునీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐటీడీఏ పీవోతో కలిసి నాగోబా దర్బార్ హాల్‌లో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ముందుగా మెస్రం వంశీయులతో మాట్లాడి సమస్యలు, చేయాల్సిన ఏర్పాట్ల వివరాలను తెలుసుకున్నారు. గత సంవత్సరం శాఖల వారీగా చేసిన ఏర్పాట్ల వివరాలు ఈ సంవత్సరం చేయాల్సి ఏర్పాట్ల వివరాలను సేకరించారు. వెంటనే శాఖల వారీగా ఏర్పాట్లపై ప్రణాళిక తయారు చేసి నివేదికను తనకు అందించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. నాగోబా జాతర ఫిబ్రవరి 9 రాత్రి నుంచి 15వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. 12న దర్బార్ ఉంటుందని, దర్బార్‌కు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు వివిధ శాఖల మంత్రులు వచ్చే అవకాశాలున్నాయని ఆ స్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు. నాగోబా ఆలయ పరిసర ప్రాంతంలో తాగునీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య రాకుండా చూడాలన్నారు. ప్రస్తుతం ఉన్న శాశ్వత మరుగుదొడ్లకు మరమ్మతులు చేయడంతో పాటు గోవడ్ వద్ద మర్రి చెట్టు, పోలీస్‌క్యాంప్, జాతర నిర్వహణ స్థలాల్లో తాత్కాలికంగా స్నానపు గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం పనులు చేయించాలన్నారు. తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల ఏర్పాటు, భారికేడ్ల ఏర్పాటు, ముత్నూర్ నుంచి కేస్లాపూర్ వరకు ఉన్న రోడ్డు మరమ్మతు పనులు చేయడంతో పాటు మెండపల్లి నుంచి నాగోబా ఆలయం వరకు హర్కపూర్ చౌక్ నుంచి కేస్లాపూర్ వరకు ఉన్న మట్టి రోడ్లను మొరం పోసి మరమ్మతు చేయాలన్నారు. ఈ పనులన్నీ జనవరి 30లోగా పూర్తి చేయాలన్నారు. ఈ సారి మహాలక్ష్మి పథకం అమలులో ఉందని, మహిళా భక్తులు అధిక సంఖ్యలో జాతరకు వచ్చే అవకాశాలున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు జాతర ప్రారంభం నుంచి ముగింపు వరకు అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సులను కేస్లాపూర్ గ్రామం మీదుగా నడిపించాలన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడారు. ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో ఉండి మెస్రం వంశీయుల సహాయ సహకారాలు తీసుకుని భక్తులకు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. శాఖల వారీగా ఇచ్చిన బాధ్యతలను గడువు లోగా పూర్తి చేసి నాగోబా జాతరను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకుడు అర్క ఖమ్ము మాట్లాడుతూ గత జాతరలో దొంగతనాలు, మట్కా, జూదం వంటి సంఘటనలు జరిగాయని, ఈసారి అలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జాతర నిర్వహణలో దుకాణాలు ఏర్పాటు చేస్తున్న ప్లాట్‌ల ధరను ప్రతీ సంవత్సరం పెంచడం కారణంగా వ్యాపారస్తులు నాగోబా జాతరలో దుకాణాలు ఏర్పాటు చేయడానికి వెనుకడుగు వేస్తున్నారని, ప్లాట్‌ల ధర విషయంలో కూడా ఆలోచించాలన్నారు. జాతరలో వచ్చే ఆదాయం, ఖర్చులను సూచిక బోర్డులో నమోదు చేసి సామాన్య ప్రజలకు తెలిసే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈసారి పోలీసు బందోబస్తును పెంచుతామని అధికారులు తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీవో కిషన్, డీపీవో శ్రీనివాస్, ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్‌గౌడ్, సీఐ రామకృష్ణ, ఉట్నూర్ ఆర్‌డీవో జీవకర్‌రెడ్డి, సర్పంచ్ మెస్రం రేణుకనాగ్‌నాథ్, నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావు, దేవాదాయ శాఖ ఈవో రాజమౌళి, ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారం, మెస్రం వంశం ఉద్యోగస్థులు, మెస్రం మనోహర్, సోనేరావు, శేఖర్‌బాబు, దేవ్‌రావు, ఆనంద్‌రావు, మెస్రం వంశీయులు, అధికారులు ఉన్నారు.


ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ఉత్తమ ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు


ప్రగతి చక్ర అవార్డులు అందుకుంటున్న ఉట్నూర్ ఆర్టీసీ ఉద్యోగులు

ఉట్నూర్, జనవరి4: ఉట్నూర్ ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న ఉత్తమ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డులను ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సోలేమాన్ అందించారు. గురువారం ఉట్నూర్ ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధిక ఆదాయం తెచ్చిన డ్రైవర్లురాజన్న, వినోద్, రఫిక్, అలీ, కండక్టర్లు ఏటీరామ్, సుభాష్, పద్మ, కేవీఆర్‌గౌడ్‌లకు అవార్డులకు ఎంపిక చేసి ప్రశంసా పత్రాలు అందించామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం ప్రవీణ్‌కుమార్, ఉట్నూర్ డిపో ట్రాఫిక్ ఇన్‌చార్జి జనార్దన్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి


కేక్ కట్ చేస్తున్న అదనపు కలెక్టర్ శ్యామల దేవి

ఆదిలాబాద్‌అర్బన్, జనవరి4:దివ్యాంగుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. అంధుల లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని గురువారం ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి మిల్కా ఉన్నారు.ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

ఉట్నూర్: ఉట్నూర్ కొమురంభీం ప్రాంగణంలో ఉన్న ఐటీడీఏ వికాసం ప్రత్యేక పాఠశాలలో గురువారం బ్రెయిలీ లిపిని కనుకొన్న లూయిస్ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికాస్ మాట్లాడుతూ కంటి చూపులేని విద్యార్థులకు చదువుకోవడానికి బ్రెయిలీ లిపి ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి గొప్ప లిపిని అందించిన లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బ్రెయిలీ లిపిలో చదవడం, రాయడం పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రెయిలీ లిపిలో బోధిస్తున్న ఉపాధ్యాయులను తోటి ఉపాధ్యాయులు సన్మానించారు.

గిమ్మా గ్రామ వాసికి డాక్టరేట్ పురస్కారం

జైనథ్, జనవరి4: మండలంలోని గిమ్మా గ్రామానికి చెందిన రాసం సవితకు గురువారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. రైతు రాసం కిష్టు-లక్ష్మి దంపతుల కుమార్తె సవిత ఒకటి నుంచి పదో తరగతి వరకు గిమ్మా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల్లో చదువు పూర్తి చేసిన తర్వాత పీజీని హైదరాబాద్ ఉస్మానియాలో పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేసింది. ప్రస్తుతం మంచిర్యాలలో ఎస్సీ గురుకుల పాఠశాలలో రసాయన శాస్త్రం అధ్యాపకురాలికి విధులు నిర్వర్తిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో ఉత్పన్నల సంశ్లేషణ, జీవ మూల్యాంకనం అనే అంశంపై పరిశోధనపై ఆమె కృషికి ఫలితంగా డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రొఫెసర్ యాదగిరి స్వామి డాక్టరేట్ పురస్కారాన్ని అందజేశారు.



డాక్టరేట్ అందుకుంటున్న సవిత

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 6.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.30PM
LIGHT HOUSE CINE MAGIC 9989776611

నేడే బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES (GANESH) BHARI 9296509333

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

RE-RELEASE BLOCKBUSTER



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విజయవంతమైన 2వ వారం

తగ్గించిన టికెట్ రేట్లతో డెవిల్ చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్ టికెట్ రేటు - 150/-, మల్టీప్లెక్స్ రేటు - 175/- 250/-



సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటరమణ/పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.30,6.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.45

విజయవంతమైన 6వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
HINDI VERSION

విజయవంతమైన 5వ వారం



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నిలబెట్టుకుంటాం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- సదర్మాట్ ఆయకట్టుకు నీటి విడుదల

ఖానాపూర్, జనవరి 4 : ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని వంద రోజుల్లో కచ్చితంగా నిలబెట్టుకుంటామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం ఖానాపూర్ మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు. తొలత స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారుల తీరుపై బొజ్జు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ పాటించడంతో పాటు ఏ కార్యక్రమం నిర్వహించిన ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం సదర్మాట్ ఆనకట్ట నుంచి ఆయకట్టుకు నీటి విడుదల చేశారు. యాసంగి పంటకు సరిపడా నీటిని అందజేస్తామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఎస్ఆర్ఎస్‌పీలో నీటి నిల్వ తక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు సాగునీటిని వృథా చేయకుండా వాడుకోవాలని సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. 9 ఏళ్లలో హామీలు నెరవేర్చక చతికిలబడిన బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల అభీష్టం మేరకే నడుచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు దగ్గరగా ఉండడాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఇష్టారాజ్యంగా బీఆర్ఎస్ దుష్ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్, మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్, మండల కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ మజీద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కదార్ల గంగనర్సయ్య, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు తోట సత్యం, జిల్లా నాయకులు జంగిలి శంకర్, కట్ట శ్రీనివాస్, సార్ల నర్సయ్య, దొనికేని సాగర్, సత్యనారాయణ, తదితరులున్నారు.



సదర్మాట్‌కు నీటి విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు

నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పెంబి : నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం పెంబి మండల కేంద్రానికి చెందిన వడ్లూరి జగన్నాథ్ ఆపరేషన్ కోసం రూ.2 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సల్ల స్వప్నిల్ రెడ్డి, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు తులాల శంకర్, దొనికేని దయానంద్, తదితరులున్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా

- ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూజలు

ముథోల్, జనవరి 4 : ముథోల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తానని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. గురువారం ముథోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేద పండితుల ఆధ్వర్యంలో హోమంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు కష్టసుఖాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉండి అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తానన్నారు. వారంలో మూడు రోజులు ముథోల్ క్యాంపు కార్యాలయంలో మరో మూడు రోజులు భైంసాలో ప్రజలకు అందుబాటులో ఉండి ఆయా గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బాసర అమ్మవారి ఆలయాన్ని యాదాద్రి ఆలయం మాదిరిగా అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అలాగే బాసర ట్రిపుల్ ఐటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటానని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపడుతానని అన్నారు. విద్య, వైద్యం, సాగునీరుపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. భైంసా పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో సరిపడా మందు బిల్లలు, డాక్టర్లు, నర్సులు లేరని, వెంటనే ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేవిధంగా చూస్తానని తెలిపారు. అలాగే 28 ప్యాకేజీ పనులు పూర్తయ్యేలా అధికారులకు దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గంలోని సుమారు 70 వేల ఎకరాలకు సాగునీరు అందేలా చేస్తానన్నారు. తమపై నమ్మకం ఉంచి అధిక మెజారిటీతో గెలిపించిన ముథోల్ నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు అంజుకుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యన్నగారి భూమన్న, రావుల రాంనాథ్, నగరం నారాయణ రెడ్డి, నాయకులు రమేష్, రవి పాండే, నర్సాగౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మండల ఇంచార్జి టి. రమేష్, దశరథ్, శ్రీనివాస్, మోహన్, లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ భూమేష్, బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పథకాల్లో పేదవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

లోకేశ్వరం: ప్రజా పాలన కార్యక్రమంలో మొదటి ప్రాధాన్యత పేదవారికి ఇవ్వాలని, అనర్హులకు పథకాలు అందితే సహించేది లేదని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. గురువారం లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రజల వద్దకు పాలన కార్యక్రమాన్ని తీసుకువచ్చి ప్రజల సమస్యల కోసం కృషి చేశారని ప్రస్తుత ప్రభుత్వం అవే పథకాలకు పేర్లు మార్చి ప్రజల్లోకి తీసుకెళ్లడం హర్షనీయమన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 412 గ్యారంటీలను ప్రజలకు అందించేందుకు మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు గ్యారంటీలను మాత్రమే అమలు చేసిందన్నారు. కానీ మిగతా పథకాలను వెంటనే అమలు చేయాలని లేనిచో ఆ పథకాలు అమలయ్యే వరకు అసెంబ్లీలో పోరాడుతామని తెలిపారు. తనకు సేవ చేసేందుకు ప్రజలు ఐదు సంవత్సరాలు అవకాశం ఇచ్చారని, పేదవారికి సేవ చేయాలని తపనతోనే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అలాగే ఇంచార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి, తహసీల్దార్ మోతిరాం, సర్పంచ్ శారద భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

అయోధ్య రాముని అక్షింతల పంపిణీ



అంక్షింతలను పంపిణీ చేస్తున్న భజరంగ్‌దళ్ సహాయ కార్యదర్శి

బోథ్, జనవరి 4 మండలంలో గురువారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ కార్యకర్తలకు రామయ్య అంక్షింతలను పంపిణీ చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భజరంగ్‌దళ్ కార్యకర్తలకు భజరంగ్‌దళ్ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

రేపు బేల, జైనథ్ మండలాల కమిటీల నియామకం

మావల, జనవరి 4: సమాజ ఐక్యత, అభివృద్ధిలో భాగంగా శనివారం బేల, జైనథ్ మండలాల ఆదివాసీ పర్ధాన్ సమాజ్ కమిటీలను నియమించనున్నట్లు ఆ సమాజ్ జిల్లా అడహక్ సభ్యులు పూసం ఆనందరావు, నైతం శుక్లాల్, పూసం ప్రభాకర్, సుభాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు బేల, మధ్యాహ్నం 2 గంటలకు జైనథ్ మండల కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆయా మండలాలకు చెందిన ఆదివాసీ పర్ధాన్ సమాజ్ పెద్దలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువత, మహిళలు అందుబాటులో ఉండాలని కోరారు. ఆదివాసీ పర్ధాన్ సమాజ్ తరఫున నిర్వహించే సమావేశాల్లో భాగస్వాములై ప్రతి ఒక్కరూ ఆదివాసీ సమాజ్ అభ్యుద్ధికి సహకరించాలని కోరారు.

నేటి నుంచి వార్షికోత్సవాలు

బోథ్, జనవరి 4: మండలంలోని పాట్నాపూర్ గ్రామంలో శుక్ర, శనివారాల్లో సద్గురు ఫులాజీ బాబా 16వ వార్షికోత్సవ వేడుకల నిర్వహించనున్నట్లు రాజబాబు భక్తబృందం తెలిపారు. శుక్రవారం సామూహిక ధ్యానం వివిధ గ్రామాల వారిచే భజన కార్యక్రమం ఉంటుందన్నారు. శనివారం రోజున ధ్వజారోహణ, అన్నదాన నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గాను భక్తులు రావాలని కోరారు.

ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల అదుపులో బోథ్ యువకుడు

బోథ్, జనవరి4: మండల కేంద్రానికి చెందిన యాదాగౌడ్ అనే యువకుడిని హైదరాబాద్‌కు చెందిన ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకు వెళ్లినట్లు తెలిసింది. బుధవారం ఉదయం మండల కేంద్రానికి చేరుకున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు నేరుగా స్థానిక పోలీసుస్టేషన్‌కు చేరుకుని ఇక్కడి అధికారుల సహకారంతో యువకుని ఇంటికి చేరుకున్నారు. పోలీసులు వెళ్లిన సమయంలో యువకుడు లేకపోవడంతో వారి కుటుంబీకులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఆ తరువాత యువకుడు రావడంతో యువకుడి కుటుంబీకులను ఇంటికి పంపించారు. ఆ తరువాత సదరు యువకుడిని తాముహైదరాబాద్‌కు విచారణ నిమిత్తం తీసుకువెళుతున్నామని సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రాసి ఇచ్చి హైదరాబాద్‌కు తీసుకుని వెళ్లినట్లు తెలిసింది.

● కమిషనర్ ఆదేశాలతోనే...

ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఆదేశాలతో హైదరాబాద్ నుంచి ఎక్సైజ్ శాఖ అధికారులు వచ్చినట్లు తెలిసింది. హైదరాబాద్‌లోని బాలానగర్, పటాన్ చెరువు పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసుల్లో కొందరిని రిమాండ్ చేశారు. వారు ఇచ్చిన సమాచారంతోనే బోథ్‌కు చెందిన యువకుడిని అదుపులోకి తీసుకుని ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెల్ల కల్లులో మత్తు కోసం వాడే క్లోరోఫామ్, అల్ప్రాజోలం అనే నిషేధిత మత్తు మందును కొంత మంది వినియోగిస్తున్నారని అంటున్నారు. అల్ప్రాజోలం మత్తు మందు కిలో మూడు లక్షల రూపాయల వరకు ఉంటుందని దీనిని కే వలం డ్రగ్స్‌గా వాడేందుకు ఆసక్తి చూపుతారని అంటున్నారు. అయితే రి మాండ్‌లో ఉన్న డ్రగ్స్ స్మగ్లర్‌లను స్థానిక యువకునికి ఉన్న సంబంధాలు ఏమిటనేది చర్చనీయాంశంగా మారింది. ఏదిఏమైనా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు యువకుడిని తీసుకువెళ్లడంతో చర్చనీయాంశంగా మారింది.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ముందుంటుంది

జైనథ్,జనవరి4:తెలంగాణ రాష్ట్రంతో పాటు జిల్లాని ఆయా ప్రభుత్వ ఎయిడెడ్ తదితర పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ఎళ్లప్పుడు ముందుంటుందని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కూడల రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం జైనథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 2024 క్యాలెండర్‌ను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డితో చర్చలు జరిపేందుకు సంఘం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండలాధ్యక్షుడు సీమర్ల నర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, సంఘం బాధ్యులు కె.వెంకటరమణ, ఎస్.సంజయ్‌రెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షుడు జి.రమేష్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జైనథ్‌లో పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం

ఆదిలాబాద్అర్బన్, జనవరి4:ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా గౌస్ఆలం గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయనకు ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి బాధ్యతలను అప్పగించారు. అంతకు ముందు నూతన ఎస్పీ గౌస్ ఆలంకు జిల్లా పోలీసు యంత్రాంగం అధికారులు పుష్పగుచ్ఛం అందజేశారు. ఇరువురు అధికారులు జిల్లా స్థితిగతులు, పరిస్థితులు, శాంతి భద్రతల అంశాలపై చర్చించుకున్నారు.

కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్పీ...

నూతనంగా జిల్లాకు వచ్చిన ఎస్పీ గౌస్ఆలం గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్‌రాజ్ పీఎస్‌ని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థినులు



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ఎస్‌వో రజిత

నేరడిగొండ, జనవరి4: మండలంలోని కేజీబీవీ విద్యార్థినులు అండర్-14 విభాగంలో ప్రతిభ చూపించి రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పోటీల్లో ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్ 14 కేజీబీవీకి చెందిన ఆరుగురు విద్యార్థినులు ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కేజీబీవీ ప్రత్యేకాధికారి రజిత, పీటీటీ స్నేహం కోచ్‌రవి, ఉపాధ్యాయ బృందం విద్యార్థినులను అభినందించారు.

ఐదో తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బోథ్, జనవరి 4: సాంఘిక సంక్షేమం గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశంపై కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత గురువారం మండలం కేంద్రంలో వివిధ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన విద్యతోపాటు మంచి ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రవేశ పరీశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉంటుందని విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అడవిపంది దాడిలో రైతుకు గాయాలు

ఉట్నూర్, జనవరి4: మండలంలోని సాలెవాడ(కె)లో మొక్కజొన్నకు నీరు పెడుతున్న రైతు సత్తుసింగ్‌పై అడవిపంది దాడి చేసి బుధవారం రాత్రి తీవ్ర గాయపరిచింది. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో తొడకు తీవ్ర గాయాలుకావడంతో వైద్యం అందించారు. పేద రైతు కుటుంబాన్ని అటవీ శాఖ ద్వారా నష్ట పరిహారం అందించి ఆదుకోవలని బీఆర్‌ఎస్ నాయకుడు భరత్ కోరారు.

దరఖాస్తు ఫారాలను విక్రయిస్తే కఠిన చర్యలు



భీంపూర్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తలమడుగు, జనవరి4: దరఖాస్తు ఫారాలను ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి హెచ్చరించ్చారు. మండలంలోని రుయ్యాడిలో నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ శ్యామలాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ అభివృద్ధి పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు స్వీకరణ కేంద్రాలు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా అధికారులు సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టిందని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజమోహన్, నాయబ్ తహసీల్దార్ ప్రభాకర్, సర్పంచ్ పోతారెడ్డి, ఎంపీటీసీ రమేష్‌రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ అభయ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భీంపూర్: మండల కేంద్రంలో గురువారం ప్రజా పాలన కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకులతో కలిసి పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు. భీంపూర్ సర్పంచ్ మడావి లింబాజి, ఉప సర్పంచ్ రవీందర్, గ్రామస్థులు అనిల్ జాదవ్‌ను సన్మానించారు.

అనంతరం దన్నోరాలో బీఆర్‌ఎస్ నాయకుడు గోప మహేందర్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు కుంరా సుధాకర్, తాటిపల్లి రాజు, ఎంపీపీ కుడిమేత సంతోష్, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, మండల కన్వీనర్ మేకలనాగయ్య, రైతుబంధు అధ్యక్షుడు మార్శెట్టి అనిల్, డీసీసీబీ డైరెక్టర్ బక్కి గోవర్ధన్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాస్, డీటీ హరిదాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ నాలుగు నెలలకోసారి ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రజాపాలనలో భాగంగా గురువారం నాగపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ జాదవ్ సునీల్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు కోసం నిర్వహిస్తున్న గ్రామసభలలో ప్రజలందరు తమ దరఖాస్తులను పెట్టుకోవాలని కోరారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ఖయ్యుం, ఉప సర్పంచ్ విజయసాగర్, మండల బీసీసెల్ అధ్యక్షుడు శ్రీరాములు, కిసాన్‌సెల్ నాయకులు సావంత్, శివాజీ, అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎంపీడీవో బోడ తిరుమల ఆధ్వర్యంలో ఉమ్రిలో, ఎంపీవో మహేశ్‌కుమార్ ఆధ్వర్యంలో చింతకర్రలో గ్రామ సభలునిర్వహించారు.

తాంసి: ప్రభుత్వ ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో భూమయ్య అన్నారు. గురువారం తాంసిలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులు సమర్పించే దరఖాస్తుల్లో తప్పులు లేకుంగా చూడాలని ఆదేశించారు. దరఖాస్తు పత్రంతో పాటు ఆధార్ కార్డు రేషన్ కార్డు, జిరాక్స్‌లు మాత్రమే సమర్పించేలా చూడాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పుష్పలత అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో ప్రజా పాలనగ్రామసభలను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో ప్రజా పాలన ఉద్దేశం, లక్ష్యాలను తెలియజేసే నోట్‌ను చదివి వినిపించారు. దరఖాస్తు దాఖలాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు భారీసంఖ్యలో తరలిరావడంతో అధికారులపై ఒత్తిడి పెరిగింది. పోలీసు భద్రతను కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కోరెంగ గాంధారి సుంకట్‌రావు, జడ్పీటీసీ పుష్పలత, ఎస్సై దుబ్బాక సునీల్, ఎంపీటీసీ గిత్తే ఆశాబాయి, పంచాయతీ ఈవో సంజీవరావు, ఉప సర్పంచ్ గణేష్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముఖడే ఉత్తం తదితరులు పాల్గొన్నారు.



రుయ్యాడిలో గ్రామసభను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

బోథ్: మండలంలో ప్రజా పాలన కార్యక్రమం గురువారం కొనసాగింది. సోనాల, పాట్నాపూర్ గ్రామాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులు భారీ సంఖ్యలో దరఖాస్తులు అందించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు ప్రజా పాలనలో ప్రత్యేక అవకాశం కల్పించి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఉద్యమకారుడు షేక్ మహమూద్ ఈ అవకాశం కల్పించడంతో సంతోషం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఎంపీ ఈవో జీవన్ రెడ్డి, సర్పంచ్ చెట్ల పెళ్లి సదానందం పాల్గొన్నారు.

సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాల కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సురేష్ అన్నారు. గురువారం మండలంలోని కుంటగూడ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మడావి గంగారాం, ఉప సర్పంచ్ భీంరావ్, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్, పటేల్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల జలపాతం వద్ద సినిమా షూటింగ్

నేరడిగొండ, జనవరి4: రాష్ట్రంలోనే ఎత్తైన జలపాతంగా పేరొందిన కుంటాల జలపాతం వద్ద గురువారం స్వాగ్ చిత్ర నిర్మాణం చేపట్టారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విష్ణు కిరీటీ, రీతువర్మ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. పూర్వకథ నేపథ్యంలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని డైరెక్టర్ అసిత్ మోహి ఆధ్వర్యంలో కుంటాల జలపాతం వద్ద రాజు, భటుల సన్నివేశాన్ని చిత్రీకరించారు. జలపాతం వద్ద అటవీ శాఖాధికారులు ఎఫ్‌ఎస్‌వో వసంత్‌కుమార్, ఎఫ్‌బీవో సచిన్ భద్రతలు చేపట్టారు.



సినిమా సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్న దృశ్యం

సైన్స్ సంబరాలను విజయవంతం చేయండి : డీఈవో

ఆదిలాబాద్అర్బన్, జనవరి4: చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలని డీఈవో ప్రణీత అన్నారు. చెకుముఖి సైన్స్ ఫెస్టో పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతీ సంవత్సరం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ చెక్కుముఖి సైన్స్‌టాలెంట్ టెస్టు, పాఠశాల స్థాయిలో ఈ నెల 19న మండల స్థాయిలో ఈ నెల 27వ తేదీన, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 3వ నిర్వహించే ఈ టెస్టుని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రవీందర్, టీఎస్‌టీయూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి అశోక్,డీఎస్‌వో రఘురమణ, నారాయణ, సుజాత్‌ఖాన్, గౌరవ అధ్యక్షులు గోపాల్‌సింగ్ తిలావత్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా కోశాధికారి శ్రీధర్‌బాబు, ఉమకాంత్‌రావు, సంజీవ్‌రెడ్డి, సురేష్‌పీజీహెచ్‌ఎం రాజు పాల్గొన్నారు.

హైమన్‌డార్ఫ్ దంపతుల వర్ధంతి కరపత్రాలు విడుదల

జైనూర్, జనవరి 4: మండలంలోని మార్లవాయి ఆదివాసులు, గ్రామసర్పంచ్ కనకప్రతిభ తదితరులు గురు వారం డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క, శ్రీశిశు, పంచాయతీరాజ్‌మంత్రి సీతక్కను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల11న మానవ పరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హైమన్‌డార్ఫ్, ఆయన సతిమణి జెట్టి ఎలిజిబెత్‌ల వర్ధంతిని అధికారికంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని వారిని కోరారు. అనంతరం డార్ఫ్ దంపతుల వర్ధంతి కరపత్రాలను డిప్యూటీ సీఎం, మంత్రి సీతక్క విడుదల చేశారు. కార్యక్రమంలో సార్మేడి జుగునాక దేవరావ్, సర్పంచ్ కనక ప్రతిభ, డార్ఫ్ యువజన సంఘం అధ్యక్షుడు కనక వెంకటేశ్వర్‌రావ్, ఉపసర్పంచ్ జుగునాక సావిత్రి, ఆదివాసులు గణపత్, మాజీసర్పంచ్ కనక కొద్దు పాల్గొన్నారు.

పులి సంచారంపై పుకార్లు

కౌటాల, జనవవరి 4: మండలంలోని చీపురుదుబ్బ గ్రామ శివారులో గురువారం ఉదయం పెద్దపులి సంచరి స్తోందని గ్రామశివారులోని రైతులు, కూలీలు ప్రచారం చేశారు. ఉదయం పత్తి తీయడానికి వెళ్లినప్పుడు పులి కనిపించిందని వెంటనే తామంతా ఇళ్లకు వచ్చామని గ్రామస్థులు తెలిపారు. దీంతో విషయం తెలుసుకున్న ఎఫ్‌బీవో ఆలం ప్రభాకర్ గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు పులి సంచరించిన ప్రాంతాల్లో పాద ముద్రలను గుర్తించేందుకు వెళ్లగా అక్కడ ఎలాంటి పులి అడుగులు లేవని ఆయన తెలిపారు. రైతులు, కూలీలు భయ పడా ల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. అనవసరంగా ఇలా పులులు సంచరిస్తున్నట్లు పుకార్లు లేపకూడదన్నారు. పులి కనిపించినట్లయితే వెంటనే తమకు తెలియజే యాలని సూచించారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత

వాంకిడి, జనవరి 4: పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గురువారం సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా వాంకిడి పోలీ సులు స్వాధీనపరుచుకుని బాధితుడికి అందజేశారు. మండలంలోని ఖమాన గ్రామానికి చెందిన బిల్ల తిరుపతి రూ.10,500 విలువచేసే ఫోన్ ఆరునెలల క్రితం పోగొ ట్టుకుని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై సాగర్ ఫోన్‌ను స్వాధీనపర్చుకుని బాధితుడికి అప్పగించి నట్లు తెలిపారు.

9నుంచి సదరం శిబిరాలు

ఆసిఫాబాద్, జనవరి 4: ఈనెల 9నుంచి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దివ్యాంగుల సౌకర్యార్థం సదరమ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు డీఆర్డీవో సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9న మూగ, చెవిటి దివ్యాంగులకు, 18నఅంధులకు, 23న మానసిక వైకల్యం కలిగిన వారికి, 30న ఎముకలకు సంబంధించిన దివ్యాంగులకు సదరమ్‌శిబిరం నిర్వహిస్తామని దివ్యాం గులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రెగ్యులర్ జిల్లా విద్యాధికారిని నియమించాలి

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 4: జిల్లాకు రెగ్యులర్ జిల్లా విద్యాశాఖాధికారిని నియమించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీకానంద్ కోరారు. గురువారం జిల్లాకేంద్రంలోని సంఘ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్నిరోజులుగా రెగ్యులర్ విద్యాశాఖాధికారి లేక పోవడంతో విద్యావ్యవస్థ కుంటుపడిందన్నారు. గతంలో జిల్లాలో పని చేసిన విద్యాశాఖాధికారి బదిలీపై వెళ్లడంతో పోస్టు ఖాళీ అయిందని వెంటనే జిల్లా విద్యాధికారిని నియమించాలని కోరారు.

రుద్రకసలో కేంద్ర సంక్షేమ పథకాలపై సర్వే

సిర్పూర్(యు), జనవరి 4: మండలంలోని బాండేయర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల రుద్రకస(కోలంగూడ)లో గురువారం కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలపై అధికారులు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మహగాం స్కూల్ కాంప్లెక్స్ ఎస్‌సీఆర్పీ సిర్మేల మారుతి మాట్లాడుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్‌పాయ్ ఆదేశాలతో పీవీటీజీ గ్రామాల్లో వివిధ అంశాలపై సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పీఎంజేఎవై, ఆయుష్మాన్ భారత్, కిసాన్ క్రెడిట్ కార్డు, కిసాన్ సమ్మాన్ నిధి క్రిడిట్ కార్డు, ఎఫ్‌ఆర్‌వో పట్టాలింక్, ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఓటర్ కార్డు తదితర అంశాలపై ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించినట్లు తెలిపారు. సర్వే వివరాలను ఐటీడీఏ కార్యాలయంలో సమర్పిస్తామన్నారు.

ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేస్తాం

● ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు



కౌటాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

కౌటాల, జనవవరి 4: ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రాణహిత ప్రాజెక్టు పూర్తిచేసి తూర్పు ఆదిలాబాద్ జిల్లాలోని బీడు భూములకు సాగు నీరందించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం కూడా ఈదిశగా ఆలో చిస్తుందని తెలిపారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటామని ప్రతి సమస్యపై అసెంబ్లీలో చర్చించి సమస్యలకు పరిష్కారం కనుగొంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్‌ఎంపీ, పీఎంపీలు ఎమ్మెల్యే హరీష్ బాబును ఘనంగా సన్మానించా రు. కార్యక్రమంలో మాజీమంత్రి అమర్‌సింగ్ తిలావత్, రాజేందర్, వానుపటేల్, తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి, ఎంపీడీవో నస్రుల్లా పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన విశ్రాంత ఉద్యోగులు

కాగజ్‌నగర్: ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబును గురువారం విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అధ్యక్షుడు అబ్రహం, కార్యదర్శి శివప్రసాద్, ఏఎస్ఆర్ మూర్తి, నర్సయ్య, ఎం సుబాష్, పురుషోత్తం, ముబషీర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి చేస్తా

దహెగాం: మండలాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. గురువారం మండలం కేంద్రంలోని రైతువేదికలో 108 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్గతరోడ్లు, ఖర్జీ-మొట్లగూడ గ్రామానికి బీటీ రోడ్డు, పీపీరావు ప్రాజెక్టు కాలువల మరమ్మతులు, పూడికతీత తదితర పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సులోచన, సంతోష్‌గౌడ్, వైస్‌ఎంపీపీ సురేష్, ఎంపీటీసీ జయలక్ష్మి, ఎమ్మా ర్వో కవిత, డీటీ లలిత, ఎంపీటీసీలు, నాయకులు ధనుంజయ్, పాల్గొన్నారు.

CLASSIFIEDS

WANTED

★ ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్‌లను / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని, వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం జీతం 20K ఫోన్:8977639662, 8977639663 AJH-1256

Classifieds మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం

ప్రతి రోజు... క్లాసిఫైడ్స్

FOR SALE BEAUTICIAN COMPUTERS MOBILE REPAIRING ELECTRONICS EDUCATION AUTOMOBILES WANTED

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.


మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-

ఆదిలాబాద్ : 99854 11291, నిర్మల్ : 80966 77672







andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.3, కనిష్ఠం 16.8

నిర్మల్
జిల్లా వార్తలు
8
శుక్రవారం 5 జనవరి 2024



నిర్మల్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : గత కొద్దిరోజుల నుంచి జిల్లాను హైదరాబాద్, నిజామాబాద్‌లకు చెందిన కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్‌లు చుట్టుముడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ సర్వే ప్రకారం నిర్మల్ ప్రాంతం అత్యంత పొటెన్షియల్ ఏరియాగా గుర్తించబడినట్లు చెబుతున్నారు. దీని కారణంగానే ఈ హాస్పిటల్స్ తమ వ్యాపారాన్ని మరింత లాభాలమయంగా మార్చుకునేందుకు కొత్త ఎత్తుగడను రూపొందించాయంటున్నారు. ఇందులో భాగంగానే వారు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పేరిట మోడ్రన్ దళారులను రంగంలోకి దించాయని వివరిస్తున్నారు. హైదరాబాద్‌లోని పలు మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ప్రైవేట్ హాస్పిటల్స్ గత కొద్ది రోజుల నుంచి తమ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లను విస్తృతంగా పర్యటింపజేస్తున్నారు. ఈ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పట్టణ ప్రాంతాల్లోని కొంతమంది ప్రైవేట్ డాక్టర్లను, అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్‌ఎంపీ డాక్టర్లను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ డాక్టర్లంతా తమ వద్దకు వచ్చే రోగులకు అవసరమున్నా లేకపోయినా హైదరాబాద్‌లోని తమకు కాంట్రాక్టులో ఉన్న కార్పొరేట్ హాస్పిటల్స్‌కు రెఫర్ చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. మొదట వీరి దవాఖానాలో ఒకటి రెండు రోజులు జాయిన్ చేసి ప్రాథమిక చికిత్సలు జరిపిన అనంతరం వీరిని అదనపు వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాలంటూ సూచనల రూపంలో హెచ్చరికలు చేస్తున్నారన్న ఫిర్యాదులున్నాయి. ఇలా రిఫర్ చేసిన వారికి హైదరాబాద్‌లోని హాస్పిటల్స్ భారీగా కమీషన్లు చెల్లిస్తున్నాయంటున్నారు. అలాగే తమ వద్ద చికిత్సలు జరుపుకునే రోగుల నుంచి ఈ ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ లక్షల రూపాయల్లో బిల్లులు గుంజుతున్నాయన్న ఆరోపణలున్నాయి. కాగా ఇక్కడి ప్రైవేట్ డాక్టర్లు అమాయక రోగులనే ఎక్కువగా లక్ష్యంగా చేసుకుంటున్నారంటున్నారు. వీరి అమాయకత్వంను ఆసరాగా చేసుకుని హైదరాబాద్ వెళ్లాల్సిందేనంటూ లేనట్లయితే ప్రాణాపాయం తప్పదన్న భయాన్ని సృష్టిస్తున్నారంటున్నారు. ఈ ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్స్ గ్రామ గ్రామాన తిరుగుతూ తమ హాస్పిటల్స్‌కు రిఫర్ చేస్తే తామిచ్చే కమీషన్లు, నజరానాలు, గిఫ్టులు గురించి అక్కడి ఆర్‌ఎంపీలకు ఆశ చూపుతూ తమ వైపుకు తిప్పుకుంటున్నారంటున్నారు. ఇలా కమీషన్లకు ఆశపడుతున్న ప్రైవేట్ వైద్యులు తమ నైతిక విలువలు, బాధ్యతలను పక్కనపెట్టి అమాయక రోగులను బలిపశువులు చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత కొద్దిరోజుల క్రితం జిల్లాలో విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా లాంటి జ్వరాలు విజృంభించాయి. దీనిని అదునుగా చేసుకుంటున్న హైదరాబాద్ ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ తమ ఎగ్జిక్యూటివ్స్‌ను రంగంలోకి దించి ఇక్కడి ప్రైవేట్ వ్యాపారులకు కమీషన్లు, గిఫ్టులు, ప్యాకేజీల పేరిట ఆశలు చూపాయంటున్నారు. దీంతో

- వ్యాపారం పెంచుకునేందుకు ప్రైవేటు ఆసుపత్రుల వ్యూహాలు
- జిల్లాలో రంగంలోకి కార్పొరేట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు
- రెఫరల్ కోసం భారీగా ప్రచారం
- పెద్దమొత్తంలో కమీషన్లు, నజరానాలు
- పల్లెలను చుట్టుముడుతున్న దళారులు

ఇక్కడి కొంత మంది ప్రైవేట్ డాక్టర్లు డెంగ్యూ జ్వరం పేరిట ప్లేట్లెట్స్ తగ్గిపోతున్నాయని భయం చెబుతూ రోగులను కమిషన్లకు ఆశపడి హైదరాబాద్ హాస్పిటల్స్‌కు రిఫర్ చేశారని పేర్కొంటున్నారు. హైదరాబాద్‌కు చెందిన కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్‌ల పేర్లు ఇక్కడి కొంతమంది ఆర్‌ఎంపీలకు, ప్రైవేట్ వైద్యులకు నోటి మీదనే ఉంటాయంటున్నారు. అందరికీ వీరు ఈ హాస్పిటల్స్ పేర్లు చెప్పి అక్కడికి రెఫర్ చేస్తుండటం సాధారణమైందంటున్నారు.

భారీగా కమిషన్లు, టూర్ ప్యాకేజీ

కాగా ఈ ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ తమ వద్దకు రోగులను రెఫర్ చేసే ప్రైవేట్ వైద్యులకు పెద్ద మొత్తంలో కమీషన్లు చెల్లిస్తున్నాయి. ఇలా ఓవైపు కమీషన్లు చెల్లిస్తూనే అనుకున్న టార్గెట్‌ను పూర్తి చేసిన డాక్టర్లకు ప్రత్యేకంగా టూర్ ప్యాకేజీలను కూడా అందిస్తున్నాయంటున్నారు. ఈ ప్యాకేజీలో భాగంగా గోవా, ఊటీ, బెంగుళూరు, చెన్నై, తదితర నగరాలలో వీరికి టూర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెబుతున్నారు. మరికొంత మంది వైద్యులకు విదేశీటూర్ ప్యాకేజీలను కూడా వీరు అందిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇలాంటి నజరానాలకు ఆశపడుతున్న కొంతమంది ప్రైవేట్ వైద్యులు తమ మానవీయ ధర్మాన్ని పక్కనపెట్టి అమాయక రోగులను ఆర్థికంగా అవస్థల పాలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

నమ్మక ద్రోహం

ఇక్కడి పలు గ్రామాల్లోని కొంత మంది ఆర్‌ఎంపీలను స్థానికులు అతిగా విశ్వసిస్తుంటారు. ఈ విశ్వాసాన్ని ఆ ఆర్‌ఎంపీలు తమకు అనుకూలంగా మలుచుకుంటూ ప్రైవేట్ ఆసుపత్రులతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. చిన్న చిన్న రోగాలకు తమ వద్ద వైద్యం కోసం వచ్చే అమాయకులను టార్గెట్‌గా చేస్తున్నారంటున్నారు. వీరికి మామూలు రోగాలు వచ్చినప్పటికీ వీరిని ఇక్కడి ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకుని వచ్చి ఈ ఆసుపత్రుల చేత హైదరాబాద్ రిఫర్ చేస్తున్నారంటున్నారు. జిల్లా కేంద్రంలో వైద్యం చేస్తున్న ఇద్దరు, ముగ్గురు ఆర్‌ఎంపీ డాక్టర్లకు హైదరాబాద్‌లోని కొన్ని బడా కార్పొరేట్ ఆసుపత్రులతో ప్రత్యక్ష సంబంధాలున్నాయన్న బహిరంగ ప్రచారం ఉంది.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

కమీషన్ల కోసం అమాయక రోగులను హైదరాబాద్‌కు రెఫర్ చేయడం సమంజసం కాదు. ఈ విషయమై తమకు ఎవరు ఫిర్యాదు చేసినా బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటాం. ఇలాంటి సమస్య ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలి. నేరుగా ఫిర్యాదు చేసేందుకు వెనుకాడవద్దు.

డాక్టర్ ధనరాజ్, డీఎంఅండ్‌హెచ్‌వో, నిర్మల్


అయోధ్య కరసేవలో పాల్గొన్న రామభక్తులను సన్మానిస్తున్న దృశ్యం

వైభవంగా రాములోరి అక్షింతల శోభాయాత్ర

నిర్మల్ అర్బన్, జనవరి 4 : శ్రీరామ జన్మభూమి తీర్థ యాత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ హనుమాన్ నుంచి ప్రధానవీధుల గుండా రాములోరి అక్షింతల శోభాయాత్ర వైభవంగా కొనసాగిందిజ సోమవార్‌పేట్, కాల్వగడ్డ, బెస్తవార్‌పేట్ మహిళలు మంగళ హారతులతో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలకు స్వాగతం పలికారు. హనుమాన్ మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1992 డిసెంబరు 6న అయోధ్య కరసేవలో పాల్గొన్న రామ భక్తులు గుమ్ముల అశోక్, ఒడిసెల శ్రీనివాస్, పతికే రాజేందర్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పతికే రాజేందర్ మాట్లాడుతూ... అయోధ్య రామమందిర విశిష్టతను వివరించారు. జనవరి 22న ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి దీపావళి పండగలాగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడిసెమ్మె రాజు, ఒడిసెల అర్జున్, మండలోజు గవాస్కర్, దార్గుల మహేష్, అనంతుల రాజేందర్, వెంకటేష్, పి. రమేష్, నర్సారెడ్డి, అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఆండాళ్ అమ్మవారికి గుత్తి దీపోత్సవం


అమ్మవారికి గుత్తి దీపోత్సవం నిర్వహిస్తున్న మహిళలు

నిర్మల్ కల్చరల్, జనవరి 4 : దేవరకోట ఆలయంలో ధనుర్మాస సందర్భంగా ఆండాళ్ అమ్మవారికి గురువారం మహిళలు గుత్తి దీపాలతో దీపోత్సవం నిర్వహించారు. 19వ పాశురం ప్రాధాన్యత విశిష్టత రామకన్నణ్ భక్తులకు వివరించారు. అనంతరం తీర్థ, ప్రసాద వితరణ చేశారు. అర్చకులు నవీన్, చైర్మన్ ఆమెడ శ్రీధర్, కోటగిరి గోపి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన టీజీవో నాయకులు



నిర్మల్ కల్చరల్, జన వరి 4 : నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డిని గురువారం టీజీవో నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కను అంద జేశారు. రాష్ట్ర ఈసీ మెంబర్ ముత్యంరెడ్డి, అధ్యక్షుడు ఎం. మోహన్, ప్రధాన కార్యదర్శి పీజీరెడ్డి, శంకర్, సంతోష్, సాయినాథ్ పాల్గొన్నారు.


నూతన ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జానకి షర్మిల

నిర్మల్ కల్చరల్, జనవరి 4 : నిర్మల్ జిల్లా నూతన ఎస్పీగా డాక్టర్ జి. జానకిషర్మిల గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ అధికారి నుండి క్రింది స్థాయి వరకు కృషి చేయాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. బదిలీపై వెళ్తున్న ఎస్పీ ప్రవీణ్‌కుమార్ నుంచి జిల్లాకు సంబంధించిన సమాచారం అడిగి తెలుసుకున్నారు. నూతన ఎస్పీని కలిసి జిల్లాలోని పోలీసు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందించారు.

ఎస్పీ ప్రవీణ్‌కుమార్‌కు ఘనంగా వీడ్కోలు


ఎస్పీకి వీడ్కోలు పలుకుతున్న పోలీసులు

నిర్మల్ కల్చరల్, జనవరి 4 : జిల్లాలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఎస్పీ ప్రవీణ్‌కుమార్‌కు పోలీసులు ఆయన గౌరవార్థం పరేడ్ నిర్వహించి ఘనంగా గురువారం వీడ్కోలు పలికారు. వాహనాన్ని పూలతో అలంకరించి అధికారులు తాడుతో లాగారు. అధికారులు ఎస్పీపై ఉన్న అభిమానాన్ని చాటారు.

ఎస్పీ సిహెచ్. ప్రవీణ్‌కుమార్ ఎల్బీనగర్ ఏసీపీగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా గురువారం క్యాంపు కార్యాలయంలో పలువురు సన్మానించారు. జిల్లాకు ఆయన అందించిన సేవలు ఎనలేనివన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో విశిష్ట కృషి చేశారన్నారు. ఆయనను శాలువా పూలమాలతో సత్కరించారు. జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు పాకాల రాంచందర్, కే. శ్రీనివాస్, యువరాజ్, కూన రాజేశ్వర్, దశరథ్, అనుముల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్పీని కలిసిన జగన్మోహన్‌రెడ్డి



నిర్మల్ అర్బన్, జనవరి 4 : జిల్లా ఎస్పీగా గురువారం బాధ్యతలు స్వీకరించిన జానకి షర్మిలను గండి రామన్న సాయిబాబా ఆలయ చైర్మన్ లక్కడి జగన్మోహన్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపి, సాయిబాబా చిత్రపటాన్ని అందజేశారు. అలాగే ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్తున్న ఎస్పీ ప్రవీణ్‌కుమార్‌కు కూడా ఆయన జ్ఞాపికను అందజేశారు. ఆయన వెంట డాక్టర్ ప్రవీణ్, తదితరులున్నారు.

అద్దె బకాయిలపై ఆర్‌టీసీ స్పెషల్ డ్రైవ్

భైంసా, జనవరి 4 : ప్రయాణ ప్రాంగణాల్లో పేరుకుపోయిన దుకాణాల అద్దె బకాయిల వసూళ్ల కోసం గాను ఆర్‌టీసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. గురువారం ఆదిలాబాద్ రీజనల్ మేనేజర్ మార్కెటింగ్ అధికారి గులాం సందానీ నేతృత్వంలో అధికారుల బృందం భైంసా ప్రయాణ ప్రాంగణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. అద్దె బకాయిలు ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి చెల్లించాలని ఆదేశించారు. ఇక్కడి ప్రయాణ ప్రాంగణంలో 41 దుకాణాలు ఉండగా రూ.10 లక్షలకు పైగా అద్దె బకాయిలు ఉన్నట్లుగా అధికారుల బృందం వివరించింది.త్వరితగతిన బకాయిలన్నింటిని వసూలు చేసేందుకు ప్రణాళికబద్ధమైన చర్యలు చేపట్టినట్లుగా మార్కెటింగ్ అధికారి గులాం సందాని తెలిపారు.

ఇథనాల్ పరిశ్రమ రద్దయ్యే వరకు లడాయి ఆపేది లేదు

- కలిసి వచ్చే నాయకులను గుండెల్లో పెట్టి చూసుకుంటాం
- ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి
- జాతీయ రహదారి పక్కన వంటావార్పు


జాతీయ రహదారిపై రోడ్డుపై మొహరించిన పోలీసులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

దిలావర్‌పూర్, జనవరి 4 : ఇథనాల్ పరిశ్రమ రద్దయ్యే వరకు పోరాటం ఆపేది లేదని దిలావర్‌పూర్ ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి స్పష్టం చేసింది. గురువారం 61వ జాతీయ రహదారి పక్కన వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. దాదాపు వెయ్యికి పైన గ్రామస్థులు ఈ వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఇథనాల్ పరిశ్రమపై రైతులు దాడి చేశారని చెప్పడం శుద్ధ అబద్ధమని, మొదట్లో శాంతియుతంగానే నిరసన తెలిపిఏందుకు వెళ్లామని, కానీ అక్కడ యాజమాన్యం, పోలీసులే ప్రజలను రెచ్చగొట్టి ఉద్యమాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అక్కడ జరిగిన విధ్వంసానికి తాము బాధ్యులము కామని, ముమ్మాటికి పోలీసులు, యాజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి మేము శాంతియుత పోరాటాన్నే నమ్ముతామని, అలా అని మమ్మల్ని తక్కువ అంచనా వేస్తే ప్రాణాలను సైతం లెక్కచేయమని, పరిశ్రమ రద్దు కోసం అవసరమైతే ప్రాణాలు ఇవ్వడానికి వెనుకాడమని అన్నారు. మా పోరాటానికి మద్దతు ఇచ్చే నాయకులను మా గుండెల్లో పెట్టి చూసుకుంటామన్నారు. అలా కాకుండా మాలో చీలికలు తెచ్చి పోరాటాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేసేవారి భరతం పడతామని హెచ్చరించారు. ఏదిఏమైనా మా అంతిమ లక్ష్యం ఇక్కడ ఇథనాల్ పరిశ్రమ రద్దు కావడమేనని స్పష్టం చేశారు.

జాతీయ రహదారిపై టెన్షన్ టెన్షన్

ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా గ్రామస్థులు 61వ జాతీయ రహదారి పక్కన శాంతియుతంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తుండగా మరోవైపు భారీ పోలీసు బలగాలను మొహరించడంతో కాసేపు టెన్షన్ వాతావరణం ఏర్పడింది. ముగ్గురు సీఐలు, ఎనిమిది మంది ఎస్సైలు, 150 మంది పోలీసులను మొహరించారు. కొంత మంది పోలీసులు మఫ్టీలో ఉన్నారు. వంటావార్పులో భాగంగా గ్రామస్థులు రోడ్డు పక్కన కూర్చొని భోజనాలు చేస్తూ నిరసన తెలిపారు. ఎలాంటి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

దిలావర్‌పూర్ బంద్ సంపూర్ణం

ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి పిలుపు మేరకు దిలావర్‌పూర్ బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు వ్యాపారస్థులు స్వచ్ఛందంగా కిరాణషాపులు, హోటళ్లను, చికెన్ సెంటర్లను, ఇతర వ్యాపార సంబంధ షాపులను మూసి బంద్‌కు మద్దతు తెలిపారు.

నేటి నుంచి రిలే నిరాహార దీక్షలు

ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా శుక్రవారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి ప్రకటించింది. మా పోరాటానికి ప్రతి ఒక్కరి మద్దతు అభ్యర్థిస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా సహకరించాలని వారు కోరారు.

ఈ సమస్య గత పాలకుల పాపమే : ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

జిల్లాలోని దిలావర్‌పూర్ - గుండంపల్లి గ్రామాల మధ్య ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు గత పాలకుల పాపమేనని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అప్పటి పర్యావరణ శాఖ మంత్రిగా ఉన్న అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి రైతులను పట్టించుకోకుండా పరిశ్రమకు అనుమతులు ఇప్పించారని పేర్కొన్నారు. అయితే ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. రైతులు సంయమనం పాటించాలని కోరారు. రైతులతో కలిసి త్వరలో సీఎం రేవంత్‌తో పాటు సంబంధిత శాఖ మంత్రి, అధికారులను కలిసి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. అంతవరకు అన్నదాతలు సంయమనం పాటించాలని కోరారు. నా బొందిలో ప్రాణం ఉన్నంత వరకు రైతులకు అన్యాయం జరుగనివ్వనన్నారు. ఇథనాల్ పరిశ్రమ రద్దుకు రైతులతో కలిసి పోరాడేందుకు వెనుకాడనన్నారు. అప్పటి ప్రభుత్వం అనాలోచితంగా పచ్చని పంటపొలాల్లో పరిశ్రమ నిర్మాణానికి అనుమతులిచ్చిందన్నారు. పర్యావరణ శాఖ మంత్రిగా పదవి వెలగబెట్టిన ఇంద్రకరణ్‌రెడ్డి పరిశ్రమకు అనుమతులు ఇప్పించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. అయితే ఈ విషయాన్ని రాజకీయం చేయదలచుకోలేదని ఎట్టి పరిస్థితుల్లో పరిశ్రమ నిలుపుదలకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఇప్పటికే ఈ విషయంపై జిల్లా అధికారులతో మాట్లాడమని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించామని ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆందోళన చేసిన రైతులపై కేసులు పెడితే ఉపేక్షించేది లేదని, ఎలాంటి కేసులు పెట్టవద్దని పోలీసులకు సూచించారు. రైతులపై కేసులు పెడితే సమస్య మరింత జఠిలమై శాంతి భద్రతల సమస్య ఏర్పడే ప్రమాదముందన్నారు.

60 మంది రైతులపై హత్యాయత్నం కేసులు నమోదు

మండలంలో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయించేందుకు పోరాడుతున్న రైతులపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. దిలావర్‌పూర్ - గుండంపల్లి గ్రామాల మధ్య పంట పొలాల్లో ఇథనాల్ పరిశ్రమ నిర్మిస్తున్నారు. దీంతో మండలంలోని దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామాల రైతులు ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గత మూడు నెలలుగా ఆందోళన చేస్తున్నారు. పరిశ్రమను రద్దు చేయించాలని రాజకీయ నాయకులను కలుస్తున్నారు. ఇటు రైతులు ఆందోళన చేస్తుండగానే అటు పరిశ్రమ యాజమాన్యం నిర్మాణ పనులను వేగవంతం చేస్తుండటంతో పరిశ్రమ నిర్మాణ ప్రదేశంలోనే శాంతియుతంగా ఆందోళన చేపట్టేందుకు దిలావర్‌పూర్ గ్రామస్తులు నిర్ణయించి అక్కడికి వెళ్లారు. ఈ నేపథ్యంలో అక్కడ పోలీసులకు, రైతులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగిది. అక్కడ పని చేస్తున్న కూలీలను రైతులు అడ్డుకున్నారు. అయితే పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఇథనాల్ పరిశ్రమకు చెందిన ప్రతినిధి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు 60 మంది రైతులపై ఐపీసీ 307, 353, 342, 427 సెక్షన్‌ల కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు. త్వరలో రైతులను అరెస్టు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

ఇథనాల్ ప్రతినిధి ఇచ్చిన ఫిర్యాదు మేరకే కేసులు..

ఇథనాల్ పరిశ్రమ ప్రతినిధి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 60 మంది రైతులపై హత్యాయత్నం కేసులు నమోదు చేసినట్లు దిలావర్‌పూర్ ఎస్సై యాసిన్ అరాఫత్ తెలిపారు.

లోక్‌సభ ఎన్నికల వ్యయ పరిశీలనకు ఇంటలిజెన్స్ కమిటీ ఏర్పాటు


మాట్లాడుతున్న కలెక్టర్

నిర్మల్ కల్చరల్, జనవరి 4 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా గతంలో పోటీ చేసిన అభ్యర్థుల వ్య, డబ్బు, నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీ పట్టివేత సమాచారం ఆధారంగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మినీ సమావేశ మందిరంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఇంటలిజెన్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లా స్థాయి కమిటీలు రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్ ఐటీ, బ్యాంకింగ్, కమర్షియల్ శాఖలు ప్రాథమిక నివేదిక తయారు చేయాలన్నారు. వాటిని ఎన్నికల సంఘం ప్రత్యేకంగా పర్యవేక్షిస్తోందన్నారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అడిషనల్ ఎస్పీ వీరన్న, లీడ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కోలంగూడకు బస్సు సౌకర్యం


కోలంగూడ వచ్చిన బస్సుకు
స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

ఖానాపూర్, జనవరి 4 : మండలంలోని మారుమూల గ్రామమైన కోలంగూడకు బస్సు సౌకర్యం కల్పించినట్లు ఎర్వచింతల్ సర్పంచ్ కే. గోపాల్ తెలిపారు. ఇదివరకు సోమర్‌పేట్ వరకు ఉన్న బస్సు సౌకర్యాన్ని ఆదివాసీల సౌకర్యార్థం కోలంగూడ వరకు బస్సు నడపాలని ఖానాపూర్ వైస్ ఎంపీపీ వాల్‌సింగ్, ఎర్వచింతల్ సర్పంచ్ కే. గోపాల్ నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డిని కోరినట్లు తెలిపారు. దీంతో స్పందించిన డిపో మేనేజర్ కోలంగూడ వరకు బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారని గోపాల్ పేర్కొన్నారు. సోమర్ పేట్ నుంచి కోలంగూడ వెళ్లే బస్సును గురువారం గ్రామస్థుల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోలంగూడ సర్పంచ్ గంగామణి, తదితరులున్నారు

పుల్గంపాండ్రి వరకు బస్సు కల్పించాలి

పెంబి, జనవరి 4 : మండలంలోని పుల్గంపాండ్రి వరకు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి జిల్లా నాయకులు మంచికంటి లక్ష్మణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... బస్సు సౌకర్యం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలోని రోడ్డు సౌకర్యం ఉన్న గ్రామాలు శెట్‌పల్లి, పుల్గంపాండ్రి, అంకెనా, రాయదారి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే పురుషులకు ఫ్రీ బస్సు కల్పించాలన్నారు.

అంతర్జాతీయ తెలుగు మహాసభలకు జిల్లా కవి ఎంపిక

నిర్మల్ కల్చరల్, జనవరి 4 : తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శుక్రవారం నుంచి జరిగే 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలకు నిర్మల్‌కు చెందిన పద్య కవి బి. వెంకట్ ఎంపికయ్యారు. అక్కడ నిర్వహించే సభల్లో పాల్గొని భారతీయ సంస్కృతి వైభవంపై పద్యాలు వినిపించి తన సాహిత్య కళ ప్రదర్శించనున్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థలు ఈ మహా సభలను నిర్వహిస్తున్నారు.

30వ వార్డులో ప్రజా పాలన

నిర్మల్ కల్చరల్, జనవరి 4 : ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గురువారం 30వ వార్డులోని ఆంజనేయ యువజన సంఘంలో నిర్వహించారు. అభయ హస్తం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అయ్యన్నగారి పోశెట్టి అన్నారు. ముతాలిఫ్ ఖాన్, హర్షద్, శేఖర్, సల్మాన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు చెల్లించండి

నిర్మల్ కల్చరల్, జనవరి 4 : మున్సిపాలిటీలో పలు విభాగాల్లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలు చెల్లించి వారి సమస్యలు పరిష్కరించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి డి. జగన్మోహన్ డిమాండ్ చేశారు. వారు చేస్తున్న ధర్నా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. నాయకులు అడెల్లు, ముత్యం, సంతోష్, రాజమణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.